Palamuru university

Govt Degree College shadnagar

Telugu

Project Work

[2021-2022]

అంశం: చిందు ఎల్లమ్మ చరిత్ర

| S.No. | Roll No. | Student Names |
|---|---|---|
| | 210330674051030 | K. శ్రావణి |
| | 210330671291004 | B. స్వప్న |
| | 210330674451007 | B. సిరిజ |
| | 20033067405013 | T. శివకుమార్ |
| | 210330674051044 | P. రచిత |

# చిందు ఎల్లమ్మ

చిందు ఎల్లమ్మ (సరస్వతి) చిందు భాగవత కళాకారిణి. చిందు తన ఇంటి పేరుగా చేసుకొని, తను అభినయించిన ఎల్లమ్మ పాత్రని సొంత పేరుగా చేసుకొని జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు పొందింది. చిందు భాగవతంలో ప్రధాన పాత్రలు పోషించిన ఎల్లమ్మ చిందు భాగవత యక్షగాన సంప్రదాయాన్ని దశాబ్దాలుగా పదిలపరిచి ముందు తరాలకు అందించింది. ఎల్లమ్మ కళాజీవితం నేపథ్యంలో గడ్డం మోహనరావు 2013 లో 'చిందు ఎల్లమ్మ' అనే పుస్తకాన్ని రాశారు.



# ః చిందు ఎల్లమ్మ ః

| | |
|---|---|
| జననం | సరస్వతి ఏప్రిల్ 1, 1914. బాసర, ఆదిలాబాద్ జిల్లా, తెలంగాణ, భారతదేశం. |
| మరణం | నవంబర్ 10, 2005. |
| జాతీయత | భారతీయురాలు |
| వృత్తి | చిందు భాగవత కళాకారిణి. |
| తల్లిదండ్రులు | పెల్లిట్ల సభిరాజ్, ఎల్లవ్వ. |



## వివాహం :-

ఎల్లమ్మకు 14 సంవత్సరాల వయస్సులోనే వివాహం జరిగింది. కాని చిందు కళకే అంకితం కావాలనే ధ్యేయంతో వైవాహిక జీవితానికి స్వస్తి పలికి, తన వల్ల భర్త నష్టపోకూడదనే ఉద్దేశంతో స్వయంగా చెల్లెలు రావమ్మకు ఇచ్చి తన భర్తకు వివాహం చేసింది.

## కళారంగ ప్రవేశం :-

నాలుగు సంవత్సరాల వయసులోనే కళారంగంలోకి ప్రవేశించింది. తల్లిదండ్రులతో కలిసి ఊరూరా తిరిగి చిందు కళాబృందాలతో వివిధ ప్రదర్శనలు ఇచ్చేది. చిన్నతనంలోనే రంభ వంటి వేషాలు కట్టి అందరినీ ఆకట్టుకునేది. ప్రభావతీ విలాసం, సుందరకాండ, చెంచులక్ష్మి, సుగ్రీవ విజయం మొదలైన కథలను ఎల్లమ్మ జానపద నృత్యరూపంలో ప్రదర్శించేది. సత్యభాను, మోహిని, సత్యవతి, సావిత్రి, చెంచులక్ష్మిలాంటి స్త్రీ పాత్రలు, అర్జునుడు, నరసింహుడు వాలి, శంకరుడు వంటి పురుష పాత్రలు ధరించేది.

1979 లో నిజామాబాదు జిల్లా మునిపల్లిలో ఎల్లమ్మకు నటరాజ రామకృష్ణ పరిచయం జరిగింది. అదే సంవత్సరంలో

జిల్లా కలెక్టరేట్‌లో చిందు ఎల్లమ్మ తన తొలి అధికారిక ప్రదర్శన ఇచ్చింది. ఆ తరువాత 1980 లో అప్పటి ముఖ్యమంత్రి. టి. అంజయ్య సమక్షంలో రవీంద్ర భారతిలో ఇచ్చిన ప్రదర్శన ఎల్లమ్మకు కళాభిమానులకు దగ్గర చేసింది.

జాతీయ స్థాయిలో గుర్తింపు

శేరిలింగంపల్లి బాలభవనకు ఇందిరాగాంధీ వచ్చినప్పుడు ప్రదర్శించిన ఎల్లమ్మ బృందం చిందు కళారూపాలను చూసి మెచ్చుకొని ఢిల్లీకి రమ్మని చెప్పింది. ఇందిరగాంధీని కలవడానికి ఢిల్లీ వెళ్లిన ఎల్లమ్మ బృందానికి అక్కడ ఇందిరాగాంధీ చనిపోయిందన్న విషయం తెలిసింది. మరోసారి ఢిల్లీ వెళ్లి రాజీవ్‌గాంధీ' సోనియా లను కలిసి తమ జానపద కళారూపాయలను ప్రదర్శించింది.

* ప్రశంసలు - పురస్కారాలు :

12 వ ఏట నుంచి చిందు భాగవతానికి అంకితమై 50 ఏళ్లకు పైగా ప్రతి ప్రదర్శనలు ఇచ్చిన ఎల్లమ్మ అనేక ప్రశంసలు, పురస్కారాలు అందుకుంది.

* రాజీవ్ ప్రతిభ పురస్కారం (2004) - రవీంద్రభారతి, హైదరాబాద్‌లో వై. యస్. రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా
* చంద్రబాబు నాయుడు చే సన్మానం (30 వేల రూపాయల

రూపాయల పారితోషికం అందజేత) - నల్గొండ జిల్లా.

* కళారత్న అవార్డు - రాష్ట్ర ప్రభుత్వం (1998-99)
* హంస అవార్డు - రాష్ట్ర ప్రభుత్వం (1999)
* జాతీయ సాంస్కృతిక మండలిచే సన్మానం - అప్నా ఉత్సవ్, ఢిల్లీ (1986)
* కలెక్టర్ బి.పి ఆచార్యచే సన్మానం - తెలంగాణా ప్రాంతీయ జానపద గిరిజన కళోత్సవం, వరంగల్ జిల్లా (1991)
* జిల్లా యువజన సర్వీసుల శాఖచే సన్మానం - స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు (1998)
* సంస్కార భారతి వారి సన్మానపత్రం - రవీంద్రభారతి (1994)
* నటరాజ రామకృష్ణ చే సన్మానం - ఆంధ్రప్రదేశ్ నృత్య అకాడమీ, విశాఖపట్నం (1982)
* పుట్టపర్తి సాయిబాబా బంగారు గొలుసుతో సత్కారం పుట్టపర్తిలో 16 రోజుల పాటు కళాప్రదర్శనలు జరిపినందుకు.
* రాష్ట్ర సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యత్వం (1982)
* రాష్ట్ర నృత్య అకాడమీ నుండి నెలకు వంద రూపాయల ఫెలోషిప్ మంజూరు (1982).
* నిజామాబాద్ నుంచి బోధన్ వరకు గల రహదారికి ఎల్లమ్మ రహదారిగా నామకరణం (2004).




మరణం :-

వయస్సు పైబడ్డ తర్వాత ఎటూ కదలలేని ఎల్లమ్మ తన మనవలు, మనవరాళ్లతో కాలం గడుపుతూ వారికి కూడా యక్షగానం, చిందు భాగోతం, ఇతర నాటకాలను నేర్పింది. వృద్ధాప్యంతో ఉన్న ఎల్లమ్మ కీళ్ల నొప్పులు, ఇతర అనారోగ్య బాధలతో ఉన్న చిందు ఎల్లమ్మ 2005, నవంబర్ 10 న తన 98 వ ఏట తుదిశ్వాస విడిచింది.